## అభివృద్ధి పనులను పరిశీలించిన డిప్యూటీ సిఎం భట్టి



3 లో

www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 03 | ఫిబ్రవరి | 2025
పేజీలు 8







# కార్పోరేషన్‌లో.. తలనాడిస్తున్న తోకలు..!

- సిసిలే చక్రం తిప్పుతున్నారట
- చర్యలు, నజరానాలు వీరి కనుసన్నల్లోనే..
- మంత్రి లక్ష్యానికి తూట్లు
- పని ఒత్తిడితో కమిషనర్.. నమ్మకంపై వదిలేసిన మేయర్

ఖమ్మం కార్పోరేషన్‌లో ఇద్దరు అధికారులు వ్యవహరిస్తున్న తీరు తోక తలను ఆడించినట్లుగా ఉంది. కమిషనర్, మేయర్ సిసిలు మొత్తం వ్యవస్థను పక్కదారి పట్టిస్తున్నారన్న ఆరోపణలు తీవ్ర స్థాయికి చేరాయి. ఖమ్మం కార్పోరేషన్‌లో పనిచేయని లేదా నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవడం, కాంట్రాక్టర్లకు బిల్లులు, కాంట్రాక్ట్ కార్మికుల వ్యవహారం వెరసి మొత్తం వ్యవహారాన్ని వీరిద్దరే చక్కబెడుతున్నట్లు సమాచారం. కమిషనర్‌కు పాలనపై పట్టు ఉన్న సిసి కమిషనర్‌ను కూడా పక్కదారి పట్టిస్తున్నారని వాస్తవాలను మరుగునపెట్టి ప్రజా ధనం కొందరి పాలయ్యేవిధంగా కార్పోరేషన్ నుంచి ఆదేశాలు జారీ అవుతున్నాయని సమాచారం.

-ప్రజాపక్షం/ఖమ్మం

2 లో

## భక్త రామదాసు మన ప్రాంతంలో పుట్టడం మన అదృష్టం



-రూ.2.65 కోట్లతో మందిరం అభివృద్ధి నిధులు మంజూరుకు కృషి
-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2 లో

## తెలంగాణపై మహా వివక్ష



-రాజకీయ వాంఛతో అంకెల గారడీ : బాగం
-సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

2 లో

## సవాళ్లు.. ప్రతి సవాళ్లు...





-ఎన్నికల కోడ్ నిబంధనలు హుష్ కాకి
-కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్‌లు
-అక్రమమన్న ప్రతిపక్షం
-పోలీసుల అత్యుత్సాహం అన్న అధికారపక్షం
-ప్రతిపక్షం వేంసూరులో.. అధికారపక్షం సత్తుపల్లిలో..
-ఎన్నికల కోడ్ ఉన్నందునే అరెస్ట్ అన్న పోలీస్‌లు
-అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ బందోబస్తు

ప్రజాపక్షం/సత్తుపల్లి: అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకుల మధ్య జరిగిన సవాళ్ళు, ప్రతి సవాళ్ళు చిలికి, చిలికి గాలివానకు దారి తీస్తున్నాయి. గత నాలుగు రోజులుగా ప్రతి పక్ష బిఆర్ఎస్ నాయకులు, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య సాగుతున్న మాటల యుద్ధం సత్తుపల్లి నియోజకవర్గాన్ని అతలాకుతలం చేస్తుంది. మా నాయకుడు మంచోడు, మీ నాయకుడు అవినీతి పరుడని కాంగ్రెస్ పార్టీ నాయకులంటే, మా నాయకుడు మంచోడు, మీ నాయకులే అవినీతి పరులను బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో పోస్టులతో పాటు, పత్రికల సాక్షిగా రచ్చకెక్కుతున్నారు. సత్తుపల్లి పట్టణంలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర వెంకట వీరయ్య అధికార పార్టీ నాయకులపై చేసిన వ్యాఖ్యలు సత్తుపల్లి నియోజకవర్గంలో పెద్ద గాలి దుమారానికి దారి తీసాయి. సండ్ర వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ

మిగతా 2లో..

# కార్పొరేషన్‌లో తలనాడిస్తున్న తోకలు..!




**ప్రజాపక్షం/ఖమ్మం :** ఖమ్మం కార్పొరేషన్‌లో ఇద్దరు అధికారులు వ్యవహరిస్తున్న తీరు తోక తలను ఆడించినట్లుగా ఉంది. కమిషనర్, మేయర్ సిసిలు మొత్తం వ్యవస్థను పక్కదారి పట్టిస్తున్నారన్న ఆరోపణలు తీవ్ర స్థాయికి చేరాయి. ఖమ్మం కార్పొరేషన్‌లో పనిచేయని లేదా నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవడం, కాంట్రాక్టర్లకు బిల్లులు, కాంట్రాక్ట్ కార్మికుల వ్యవహారం వెరసి మొత్తం వ్యవహారాన్ని వీరిద్దరే చక్కబెడుతున్నట్లు సమాచారం. కమిషనర్‌కు పాలనపై పట్టు ఉన్న సిసి కమిషనర్‌ను కూడా పక్కదారి పట్టిస్తున్నారని వాస్తవాలను మరుగునపెట్టి ప్రజా ధనం కొందరి పాలయ్యేవిధంగా కార్పొరేషన్ నుంచి ఆదేశాలు జారీ అవుతున్నాయని సమాచారం. కార్పొరేషన్ పాలనకు వ్యతిరేకంగా మీడియాలో వార్తలు వస్తే ఆయా పత్రికలు, ఛానెళ్ల రిపోర్టర్లను గ్రూపుల నుంచి తొలగిస్తూ కక్ష సాధింపు ధోరణికి వీరిద్దరు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. కమిషనర్ క్షేత్ర స్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకుంటే ఆ చర్యలు అమలు కావడం లేదని వీరిద్దరు కలిసి చర్యలు అమలు కాకుండా అడ్డుకుంటున్నారన్న ప్రచారం జోరుగా సాగుతుంది. మేయర్‌కు సంబంధించి అంతగా అనుభవం లేకపోవడం పూర్తిగా సిసిపై ఆధారపడటంతో సిసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులో కూడా సిసి నిర్ణయమే అమలవుతుందని కార్పొరేషన్‌లో రాజకీయంగా పాలన పరంగా తల పండిన కార్పొరేటర్లు ఉన్నప్పటికీ కొందరు అధికార పక్షంలో ఉన్న వారి సలహాలు, సూచనలు పట్టించుకోవడం లేదని ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ మొత్తం కార్పొరేషన్‌ను భ్రష్టు పట్టిస్తున్నారన్న ఆరోపణలకు అనేక చర్యలు ఊతమిస్తున్నాయి.

**గ్రూపుల నుంచి తొలగిస్తే సమస్య పరిష్కారం అవుతుందా...?**

కార్పొరేషన్‌కు సంబంధించి పాలన పరమైన లోపాలను ఎత్తిచూపితే వెంటనే ఆయా కార్పొరేషన్ గ్రూపుల నుంచి జర్నలిస్టులను తొలగిస్తున్నారు. సహజంగా పాలన పరమైన తప్పులను ఎత్తిచూపినప్పుడు సరిచేసుకోవాల్సింది పోయి కక్ష సాధింపు ధోరణికి పాల్పడటం శోచనీయం. మేయర్ సిసి కొంత మందితో అంటగాగుతూ తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

**మంత్రి లక్ష్యానికి తూట్లు...**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాతినిథ్యం వహిస్తున్న ఖమ్మం కార్పొరేషన్‌లో ఇటువంటి పరిస్థితులు తలెత్తడం ఒకరిద్దరు మొత్తం పాలనను పక్కదారి పట్టించడం తీవ్ర చర్చకు దారితీస్తుంది. రాష్ట్రంలోనే ఒక విజన్ ఉన్న నాయకునిగా తుమ్మలకు పేరుంది. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యానికి అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగే తుమ్మల లక్ష్యాలకు కార్పొరేషన్ లోని ఒకరిద్దరి వ్యవహారం తూట్లు పొడిచేవిధంగా ఉంది. అవినీతిని ఏనాడు ప్రోత్సహించక పోగా అవినీతి అధికారులపై కన్నెర్ర చేసి దరిదాపులకు రానివ్వని తుమ్మల కార్పొరేషన్ పాలనపై సమీక్ష నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కోట్లాది రూపాయల నిధులు తీసుకు వచ్చి అభివృద్ధికి బాటలు వేస్తున్న తుమ్మల క్షేత్ర స్థాయి తప్పిదాలపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

# తెలంగాణపై మహా వివక్ష

**ప్రజాపక్షం/ఖమ్మం :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణపై మహా వివక్ష ప్రదర్శించారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. రాజకీయ వాంచతోనే బిజెపి దాని మిత్రపక్షాలు ఏలుబడిలో ఉన్న రాష్ట్రాలకు పెద్దపీట వేశారని భారతదేశ చరిత్రలో ఇంతటి రాజకీయ వివక్ష ప్రదర్శించిన బడ్జెట్ మరొకటి లేదని ఆయన అభివర్ణించారు. కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బైపాస్ రోడ్డులో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సిపిఐ కార్యాలయం నుండి ప్రదర్శనగా వెళ్లి బైపాస్ రోడ్డులో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణకు కనీసం ఒక ప్రాజెక్టు కూడా కేటాయించక పోగా కనీస ప్రతిపాదన చేయలేదని ఆయన తెలిపారు. కేవలం సంపన్న వర్గాలకు మాత్రమే మేలు చేసే ఈ బడ్జెట్‌ను సిపిఐ పూర్తిగా వ్యతిరేకిస్తుందని హేమంతరావు తెలిపారు. భారతదేశ రైతాంగం కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో చారిత్రాత్మక పోరాటం వ్యవసాయోత్పత్తులకు మద్ధతు ధరను కల్పించాలని చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం రైతాంగ డిమాండ్లను పూర్తిగా విస్మరించిందన్నారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోతుంటే దానిని పట్టించుకోక పోగా కార్పొరేట్ శక్తులకు మేలు చేసేవిధంగా బడ్జెట్‌లో అంకెలను పొందుపర్చారని ఆయన తెలిపారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ భవిష్యత్తులో దేశాన్ని రుణ భారత్‌గా మార్చే ప్రమాదం ఉందని సుమారు 13.65 లక్షల కోట్ల రూపాయల లోటును ఎలా భర్తీ చేస్తారని ఆయన ప్రశ్నించారు. విద్యా, వైద్య రంగాలను విస్మరించారని, ధరల నియంత్రణపై ఊసెత్తలేదని బడ్జెట్‌లో అంకెలు చూస్తుంటే మోడీ సర్కార్ కార్పొరేట్లు, సంపన్నుల చేతుల్లో బంధీగా మారిందని అవగతమవుతుందన్నారు. ఈ బడ్జెట్‌ను వ్యతిరేకించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, ప్రజా సంఘాల నాయకులు గాదె లక్ష్మి నారాయణ, తాటి నిర్మల, ఇటికాల రామకృష్ణ, ఎస్‌కె సైదా పాల్గొన్నారు.

# మావోయిస్టు కేంద్ర కమిటీలో మార్పులు..?

### - హిడ్మా క్యాడర్ చేంజ్ ?



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులు వరుస వైఫల్యాలు చవిచూస్తున్న వేళ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో మార్పులు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు మడవి హిడ్మాకు కేంద్ర కమిటీలో గత కొద్ది రోజుల క్రితం చోటు దక్కిందనే వార్తలు వచ్చాయి. కాగా అబూజ్మడ్ దండకారణ్యంలో తీవ్ర ఉత్కంఠ పరిస్థితి కొనసాగుతున్న నేపథ్యంలో హిడ్మా స్థానంలో మార్పులు జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన స్థానంలో ఝార్కండ్‌కు చెందిన మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు అతిరాం మాఝి కి సెంట్రల్ కమిటీలో చోటుదక్కినట్లు ప్రచారం సాగుతోంది. గడిచిన ఏడాది కాలంలో ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు పార్టీ భారీ మూల్యం చెల్లించుకుంటోంది. భద్రతా బలగాలు మావోయిస్టుల అతిరహస్య స్థావరాలను కనుగొని చుట్టుముట్టి మట్టుపెట్టడం, బంకర్లు కనుగొని అందులో ఉన్న మందుగుండా సామాగ్రి, విప్లవ సాహిత్యం, తుపాకులు, ఇతర వస్తువును స్వాదీనం చేసుకోవడం, హిడ్మా స్వగ్రామమైన పూవర్తిలో ఆయన ప్రత్యేక స్థావరాన్ని కనుగొని అందులోని వస్తువులను స్వాదీనం చేసుకోవడం వంటి పరిణామాలు చోటు చేసుకోగా, రివార్డులు ఉన్న మావోయిస్టు నాయకులు హతమయ్యారు. గత నెల్లో జరిగిన రెండు ఎన్ కౌంటర్లలో భారీ మూల్యం చెల్లించుకున్న మావోయిస్టు పార్టీ ఎదురు కాల్పుల నుండి హిడ్మాతో పాటు తెలంగాణ మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు తప్పించుకోగా, కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి మృతి చెందారు. ఇదిలా ఉండగా నిరంతర గాలింపు చర్యలో అడవులను జల్లెడ పడుతున్న బలగాలు మావోయిస్టు పార్టీకి ఊపిరి ఆడకుండా చేస్తున్నారు. మావోయిస్టు పార్టీ కార్యకలాపాలకు పదును తగ్గినట్లు భావించిన కేంద్రకమిటీ మార్పులు చేసినట్లు వార్తలు వస్తున్నాయి.

# సవాళ్లు.. ప్రతి సవాళ్లు...

(మొదటిపేజీ తరువాయి)

కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు అవినీతిపై చర్చకు సిద్ధమని, ఆధారాలతో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్దకు రావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఒకే వేదిక వద్ద ఎదురుపడితే గొడవలు జరిగే ప్రమాదముందని అందిన నిఘా వర్గాల హెచ్చరికలతో కల్లూరు ఏసిపి రఘు ఆదేశాలతో సత్తుపల్లి పట్టణ సిఐ కిరణ్ ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారు జామున 5 గంటల నుండి బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులను ముందస్థు అరెస్ట్‌లుచేసి , బిఆర్ఎస్ నాయకులను వేంసూరు స్టేషన్ కు తరలించగా, కాంగ్రెస్ నాయకులను సత్తుపల్లి స్టేషన్ లో ఉంచారు.

**పోటా, పోటీ నినాదాలు...**

పోలీసులు ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో తెలపటం లేదంటూ, అధికార పార్టీ ఆదేశాలతోనే అక్రమంగా అరెస్ట్ లు చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ నాయకులు స్టేషన్ బయట బైటాయించి నినాదాలు చేశారు. ఇక అధికార పార్టీ నాయకులు సైతం ప్రతిపక్ష పార్టీల నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వేంసూరు స్టేషన్ కి బారాసా నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకోగా విషయం తెలుసుకున్న మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర వెంకటవీరయ్య వేంసూరు స్టేషన్ కి చేరుకుని బిఆర్ఎస్ నాయకులకు సంఘీభావం తెలిపారు. అరెస్ట్ లు అక్రమమని, సవాల్ చేసింది అధికార పార్టీ నాయకులని, బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. అదే విధంగా సత్తుపల్లి స్టేషన్ కి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.మట్టా దయానంద్ చేరుకుని నాయకులకు, కార్యకర్తలకు సంఘీబావం తెలిపారు. పోలీస్‌ల అత్యుత్సాహంతోనే గందరగోళం ఏర్పడిందని, బిఆర్ఎస్ నాయకులు రెచ్చగొట్టేలా విమర్శలు విడ్డూరంగా ఉందని , తాము అవినీతి చేసినట్లు నిరూపిస్తే తక్షణమే రాజీనామా చేస్తామని, అర్ధం లేని ఆరోపణలతో లబ్ది పొందాలని బిఆర్ ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారన్నారు.

**ఎన్నికల కోడ్ హుష్ కాకి...**

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సత్తుపల్లి నియోజకవర్గంలో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకోవడం విస్మయాన్ని కలిగిస్తుంది.

**అంబేద్కర్ విగ్రహం వద్ద పటిష్ట భద్రత...**

సవాళ్ళు, ప్రతి సవాళ్ళకి వేదికగా ఎంచుకున్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఎటువంటి ఘర్షణ వాతావరణం చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. కల్లూరు ఏసిపి రఘు అంబేద్కర్ విగ్రహం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రధాన నాయకుల్ని అరెస్టు చేసినా, కిందిస్థాయి కార్యకర్తలు విగ్రహం వద్దకు రాకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. అరెస్టయిన వారు కాంగ్రెస్ నుండి చల్లగుళ్ళ నరసింహారావు, గాదే చెన్నారావు, కమల్ పాషా, దోమ ఆనంద్, శివవేణు, మానుకోట ప్రసాద్, పింగుల సామ్యూల్, జీవన్, నాగుల్ మీరా, మోరంపూడి జగన్, వినుకొండ కృష్ణ ,సందీప్, కార్తీక్, దూదిపాల రాంబాబు, నాగేంద్ర చారి, కృష్ణ ,రామ్మోహన్ రెడ్డి, వీరస్వామి, రామారావు, శ్రీనివాసరావు తోట గణేష్ తదితరులున్నారు. టిఆర్ఎస్ నుండి శీలపురెడ్డి హరికృష్ణా రెడ్డి, వీరపనేని బాబి, దొడ్డా శంకర్ రావు, అద్దంకి అనిల్, పర్వతనేని వేణు, కాల్నేని వెంకటేశ్వరరావు, మల్లూరి అంకమరాజు, మేకల నరసింహారావు, కృష్ణ, రఫీ, రఘు, మానుకోట మధు, విజయ్ కుమార్, రామిశెట్టి కృష్ణ, అజార్, మరికంటి శ్రీను, సాదు జానకిరామ్ తదితరులున్నారు.

# మేడా రాణికి మంత్రి పొంగులేటి నివాళి



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం విప్పలమడక గ్రామంలో దిశా రిపోర్టర్ మాతృమూర్తి మేడా రాణి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విప్పలమడక వెళ్లి మేడా రాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం రాణి కుమారులు మేడా రంజిత్, మేడా సంపత్‌లను మంత్రి పొంగులేటి పరామర్శించారు. అనంతరం గరికపాడు, గన్నవరం గ్రామాల్లో మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి పలువురిని పరామర్శించారు. వైరా మున్సిపాలిటీలో ఇటీవల చనిపోయిన కాంగ్రెస్ నాయకుడు వెంపటి రంగా కుటుంబ సభ్యులను మంత్రి పొంగులేటి పరామర్శించారు. పొంగులేటి వెంట ఎమ్మెల్యే రాందాస్ నాయక్, తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ మాజీ చైర్మన్ జైపాల్, మండల కాంగ్రెస్, పట్టణ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు బానోతు విజయబాయి, ఫణితి సైదులు, పలువురు కాంగ్రేస్ నేతలు ఉన్నారు.

# భక్త రామదాసు మన ప్రాంతంలో పుట్టడం మన అదృష్టం

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** భక్త రామదాసు మన ప్రాంతంలో పుట్టాటం మన అదృష్టం భక్త రామదాసు మందిరంను ప్రతీ ఒక్కరూ గుర్తు పెట్టకునేలా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రామదాసు ధ్యాన మందిరంలో జయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం పాల్గొన్నారు. తొలుత మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆవరణలోని కాంస్య విగ్రహంకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆడిటోరియంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. భక్తరామదాసు రాముల వారి కోసం అనేక కష్టాలు పడి భద్రాచలంలో రామాలయం ను నిర్మించారని అన్నారు. అలాంటి భక్త రామదాసు మన ప్రాంతంలో పటటం మన అదృష్టం అన్నారు. ప్రతీ సంవత్సరం రామదాసు జన్మస్థలంలో నేలకొండపల్లి లోని జయంతి ఉత్సవాలను అత్యంత ఘనంగా జరుపుతున్నామని అన్నారు. అతి త్వరలోనే ప్రభుత్వం తరుపున రూ.2.65 కోట్ల నిధులను మంజూరు చేయించి ధ్యాన్యం మందిరం అభివృద్ధి కి కావాల్సిన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయ్బాబు, మాజీ ఎంపీపీ వజ్జా రమ్య, స్థానిక పెద్దలు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్నా, జెర్రిపోతుల సత్యనారాయణ,మైశా శంకర్, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, జెర్రిపోతుల అంజనీ, బచ్చలికూర నాగరాజు, గుండా బ్రహ్మం, మరికంటి రమేష్, కడియల నరేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన డిప్యూటీ సిఎం భట్టి





**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధి పనులను ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టీవిక్రమార్క మల్లు పరిశీలించారు. ఇంది రమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామం లోని చారిత్రాత్మకమైన ఈ దేవాలయానికి వచ్చేటువంటి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించడానికి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి అన్నారు. ఇందులో భాగంగా రూ.3.20కోట్లతో అభిషేక మండపం, కళ్యాణ మండపం, వేదిక,కాటే జీలు, టాయిలెట్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాలను కలియతిరుగుతూ ప్రతి కట్టడాన్ని నిశితంగా పరిశీలిం చారు. ఇప్పటివరకు జరిగిన పనులు గురించి ఆరాతీశారు. నిర్ణీత గడు వులోగా పనులు పూర్తయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నా యక్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కార్పొరేషన్ చైర్మన్‌లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యం, పిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, బొర్రా రాజశేఖర్, దొబ్బల సౌజన్య, శీలం వెంక టనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు,ద ఒడ్డా పుల్లయ్య, పమ్మి అశోక్, రామకృష్ణ, ఫణితి సైదులు, ఫణితి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిపి, షుగర్ పేషంట్లకు బత్తినేని ట్రస్ట్ సేవలు ఓవరం




**-విజయవంతంగా 53వ బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపు**
**-ప్రముఖ షుగర్, జనరల్ వైద్య నిపుణులు టి పవన్‌కుమార్**

**ప్రజాపక్షం/బోనకల్:** బిపి,షుగర్ పేషంట్లకు బత్తినేని ట్రస్ట్ వైద్యసేవలు ఓ వరమని ప్రముఖ షుగర్, జనరల్ వైద్యనిపుణులు టి పవన్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే బిపి, షుగర్, కంటి 53వ ప్రత్యేక క్యాంపు ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వైద్యులు టి పవన్‌కుమార్ మాట్లాడుతూ..బిపి, షుగర్ వ్యాధులులకు జీవనశైలి కారణంగా ఎక్కువగా ఉంటుందని, జీవన శైలిలో మార్పులు చేసుకుంటే ఈ రెండు వ్యాధులు నియంత్రించుకోవ చ్చని తెలిపారు. బిపి, షుగర్ పేషంట్లు తప్పనిసరిగా నెలకు ఒక్కసారి వైద్యపరీక్షలు చేయించుకొని వైద్యులను సంప్రదించాలని కోరారు. షుగర్ పేషంట్లు జామకాయ, పుచ్చకాయ, ఆరెంజ్‌లు, యాపిల్, నేరడ్లు పండ్లు రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. చక్కెరలో నిండిన కాఫీ, టీలు కాకుండా హెర్బల్, గ్రీన్, లెమన్‌లు తీసుకోవాలని తెలిపారు. వేపుళ్లు, ఫ్రైలు, కార్బోహైడ్రేట్ ఫుడ్‌లను తగ్గించి గోధుమలు, ఆకుకూరలు, సలాడ్స్‌సూప్స్, ఓట్స్, లో ఫ్యాట్ పెరుగు, గుడ్లు, హోల్ గ్రెయిన్ బ్రెడ్‌ల ఎక్కువగా తీసుకోవాలని కోరారు. ఈ క్యాంపులో 100 మందికి బిపి, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించి, ట్రస్ట్ సభ్యులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్, మండల కార్యదర్శి యంగల ఆనందరావు, క్యాంపు సహాయకులు, ఆర్‌ఎంపిడబ్ల్యూఏ టిఏస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావుల చేతుల మీదుగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్ , బోళ్ల ప్రసాదరావు, టిడిపి నాయకులు గొల్లపల్లి కృష్ణారావు, ఆకెన పవన్, యంగల గిరి తదితరులు పాల్గొన్నారు.

# పంటకు మంచు దెబ్బ..!

**-రబీ పంటలపై తీవ్ర ప్రభావం**
**-చీడ పీడలతో రైతులకు ఇబ్బందులు**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఎడతెరిపి లేని వర్షా లతో ఖరీఫ్ పంటలను నష్టపోయిన రైతులకు రబీ సీజన్ లో ప్రస్తుతం పొగ మంచు వాతావరణం భయ పెడుతుంది. ఉదయం 10 గంటల వరకు కురుస్తున్న మంచుతో పంటలు ఎదుగుదల లేక రైతులు సతమత మవుతున్నారు. దీనికి తోడు రోగాలు వ్యాపించడం వరస మందుల పిచికారితో ఆర్థికంగా చితికి పోతు న్నారు. పంటకు దెబ్బ రబి సీజన్ లో జిల్లావ్యాప్తంగా మొక్కజొన్న, వరి, మిర్చి, వేరుశనగ, పెసర, మిను ములు మొదలగు పంటలను విస్తారంగా సాగు చేస్తు న్నారు. ఇందుకోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు. అయితే మంచి ప్రభావంతో వరి పంట లో మోగి పురుగు,ఆకు చుట్ట పురుగు, పంట ఎదుగుదల లేకపోవడం, వేరుశనగ పంట కు పచ్చ పురుగు, లద్దె పురుగు, ఆకు పచ్చ తెగులు, మొక్కజొన్నకు సుడిదోమ, కళింగర, మిర్చి పంటకు గుబ్బ తెగులు, నల్ల తామర, పంట ఎదగకపోవడం అధికంగా వ్యాపిస్తు న్నాయి. దీంతో ఒకటికి రెండు, మూడుసార్లు మందులు కొట్టాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు పొగ మంచు కారణంగా వ్యవసాయ పనులు చేసేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు.

# విద్య, వైద్య, ఉపాధి రంగాలకు నిధులేవి..?

**ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎస్‌కె. చాంద్ పాషా**



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ విద్యా, ఉపాధి, యువజన వ్యతిరేక బడ్జెట్ అని ఏఐవైఎఫ్ జూలూరుపాడు మండల కార్యదర్శి ఎస్‌కె. చాంద్ పాషా ఖండించారు. నిర్ది ష్టమైన చర్యలు ప్రతిపాదించలేదని విద్య, వైద్యం, ఉద్యోగ కల్పన రంగంలో ప్రతిపాదనలన్నీ డొల్ల గానే ఉన్నాయని, ఉద్యోగ కల్పన రంగం ఉద్యోగాలు లేని రంగంగా మారిపో యిందని, మోడీ ప్రభుత్వ తొలి పదేళ్ల కాలంలో ఉద్యోగ కల్పన లేదని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ విద్యారంగాన్ని పూర్తిగా విస్మ రించి రాష్ట్ర విభజన లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తూ ట్రిబుల్ ఐటీ, ఐఐటి, సైనిక స్కూల్ లాంటి సదుపాయాలను కల్పించకుండా విద్యార్థులను అంధకారంలోకి నెట్టివేసి కుట్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. కార్పొరేట్ శక్తు లకు వత్తాసు పలుకుతూ విద్యలో కాషాయకరణ చూపించే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని, ఈ బడ్జెట్ లోనైనా ఎంతో ఆశలు పెట్టుకున్న యువతకు తీవ్ర నిరాశ మిగిలిందని, ఈ బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మరిన నీచ బడ్జెట్ అని తెలిపారు.

# డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లుకి నివాళి





**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరి ధిలోని 1వ వార్డులో జరిగిన డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు ప్రధమ వర్ధతి కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క, నందిని దంపతులు డాక్టర్ మల్లు వెంకటే శ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. అనంతరం వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామం లోని వ్యవసాయ క్షేత్రం ఉన్న డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు సమాధిని సందర్శించి ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్క పుష్పగుచ్చం వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కార్పొరేషన్ చైర్మన్‌లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యం, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజ శేఖర్, నూతి సత్యనారాయణ, మండల, పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదు నూరి సీతారాములు, జిల్లా మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సూతకాని జైపాల్, దాసరి దానియేలు, ఫనితి సైదులు, బోళ్ళ గంగారావు, దొడ్డా పుల్లయ్య, మల్లు రామక్రిష్ణ, ఫణితి శ్రీనివాస్, పమ్మి అశోక్, మచ్చా బుజ్జి, గద్దె మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మేడా రాణి చిత్రపటానికి నివాళి



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం విప్ప లమడక గ్రామంలో ఇటీవల మేడా రాణి అనారోగ్యంతో మరణించారు. ఆది వారం జరిగిన మేడా రాణి దశదిన కార్య క్రమంలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ మేడా రాణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనం తరం మేడా రాణి కుమారులు మేడా రంజిత్, మేడా సంపత్‌ను ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పరా మర్శించారు. నివాళులు అర్పించిన వారిలో మండల, పట్టణ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, దొడ్డా పుల్లయ్య, దాసరి దానియేలు, బోళ్ళ గంగారావు, పాలేటి నర్సింహారావు, ఫణితి సైదులు, పమ్మి అశోక్, బిడికె.రత్నం, ఫణితి శ్రీను, ఆది ఆనందరావు, మచ్చా వెంకటేశ్వరరావు(బుజ్జి), గద్దె మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

**బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు**



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు అన్నారు. ఇది చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ బీహార్ బడ్జెట్ గా మారిందని అభివర్ణించారు. బీజేపీ నుంచి 8మంది ఎంపీలు తెలంగాణలో ఉన్నా నిధులు సాధించింది సున్నా అని విమర్శించారు. రాష్ట్రానికి నిధుల కోసం కొట్లాడాల్సిన కాంగ్రెస్ నుంచి ఎనిమిది మంది ఎంపీలు ఉన్నా సాధించింది శూన్యమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పటి నుంచి కేంద్రాన్ని కోరుతున్నా నవోదయ, సైనిక్ స్కూళ్లు, ఐఐఎం, ట్రిపుల్ ఐటీ లాంటి విద్యాలయాల ప్రకటన గానీ, తెలంగాణకు ఉపయోగపడే మరే అంశం గానీ బడ్జెట్లో లేదన్నారు. ప్రాంతీయ పార్టీలకు ఎంపీలు ఉంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందనే విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు.

# లక్షడప్పులు.. వేల గొంతుకల గోడ పత్రికల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** ఎస్సీల ఏ.బి.సి.డి వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7న మహా జననేత ప్రజా ఉద్యమ గొంతుక మందకృష్ణ మాదిగ అన్న తలపెట్టిన లక్షలాది డప్పులు, వేలాది గొంతుకల చలో హైదరాబాద్ కార్య క్రమం విజయవంతం చేయా లని జూలూరుపాడు లో ఆదివారం చంగల గురునాథం మాదిగ గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జూలూరుపాడు మండల అధ్యక్షుడు దిబ్బిందుల సాయికుమార్ మాదిగ , గార్లపాటి రాంబాబు, చంగల నరసింహారావు, గార్లపాటి శివ, బద్రి, విసనపల్లి నాగ రాజు, సముద్రాల పవన్ కుమార్, నేలల ప్రదీప్, నిఖిల్, రంజిత, వికాస్, వెంకట్, నాగరాజ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక బడ్జెట్
### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన 2025 26 వార్షిక బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేకమైనదన్నారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ కు వ్యతిరేకంగా ఆయన ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే విధంగా బడ్జెట్ ఉందని, ప్రభుత్వ రంగ సంస్థలనే అమ్మకానికి పెట్టే బడ్జెట్ అని విమర్శించారు. దేశంలోని రైతులు, కార్మికులు, పేదలను విస్మరించి కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేసే పద్ధతుల్లో బడ్జెట్ ప్రవేశపెట్టారని, దీని వలన పేదలకు ఏ మాత్రం లాభం లేదన్నారు. దేశంలో 60 శాతం పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ఈ బడ్జెట్ లో చేసింది శూన్యమని, రైతు కూలీలకు ఈ బడ్జెట్ లో ఎలాంటి కేటాయింపులు జరగలేదని విమర్శించారు. రాష్ట్రంలో బిజెపికి 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా తెలంగాణ రాష్ట్రానికి రూపాయి కూడా తేలేకపోయారని, వారి అసమర్థతకు బాధ్యత వహించి పదవులకు రాజీనామా చేయాలని దండు డిమాండ్ చేశారు.

## 'లక్ష డప్పులు.. వెయ్యి గొంతుకలు' గోడ పత్రికల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/అశ్వాపురం:** ఎస్సీ వర్గీకరణ అమలు కోసం హైదరాబాద్ నగరంలో జరిగే వేల గొంతులు లక్ష డప్పుల మాదిగల సాంస్కృతిక ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం సంబంధించిన గోడ పత్రికలను అశ్వాపురం ఎంఆర్‌పిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ నందు విడుదల చేశారు. అనంతరం జరిగిన సభను ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి ఇంటికి ఒకరు పల్లెకి రెండు వాహనాల చొప్పున బయలుదేరి ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరం నడి బొడ్డున జరిగే ప్రదర్శనను జయప్రదం చేసి వర్గీకరణ అమలు చేసుకోవడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు మడిపల్లి రమేష్, నల్లగట్ల సత్య ప్రకాష్, గద్దల రామకృష్ణ, గొల్లపల్లి నరేష్, చుంచు రామ్మూర్తి, కొమ్ము రాంబాబు, చెట్టుపల్లి శేఖర్, సురేష్, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సింగరేణి మండలంలో విస్తృతంగా పర్యటించిన మాజీ ఎంఎల్‌ఏ మదన్ లాల్



**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండలంలో మాజీ ఎంఎల్ఏ, బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ బానోత్ మదన్ లాల్ విస్తృతంగా పర్యటించారు. ఆదివారం బస్లాపురం రామ్‌సింగ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొత్తూరు తండా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధరావత్ హాతీరం ఇటీవల కరెంట్ షాక్‌తో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సీతారాంపురం గ్రామంలో పర్యటించి ప్రజల బాగోగులను తెలుసుకున్నారు. భాగ్యనగర్ తండా గ్రామాల్లో సింగరేణి మండలం మాజీ జెడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్‌కి యాక్సిడెంట్ కావడంతో ఆయనను పరామర్శించారు. అనంతరం అదే గ్రామంలో శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోలంపల్లి గ్రామంలో బానోత్ పాపిలాల్ ఇటీవల ఆరోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా పేరేపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ అజ్మీర నాగేశ్వర రావు తండ్రి లచ్చు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శదించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి మండల ప్రజలు ఎవరు అధైర్యపడకండి..నేడు ఉన్నాను ఎవరికి ఏ ఆపద వచ్చిన నేను ఉన్నానని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ, ఓడిన గెలిచిన ప్రజలతోనే నా జీవితమని అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు సామూహిక ఉచిత అక్షరాభ్యాసం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బ్రిలియంట్ స్కూల్ ఆవరణ నందు నేటి ఉదయం 9:20నిమిషాలకు సామూహిక ఉచిత అక్షరాసభ్యాసమును నిర్వహించడం జరుగుతుందని బ్రిలియంట్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బూర్గంపాడు మండలంలోని పరిసర ప్రాంతాలలో మూడు సంవత్సరాలు ఆపై చిన్నారులకు ఉచిత అక్షరాభ్యాసము బ్రిలియంట్ స్కూల్ నందు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల తల్లిదండ్రులు బ్రిలియంట్ స్కూల్ నందు పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలను ఫోన్ నెంబర్లు 9866283566, 7675040619, 9705505789ను సంప్రదించాలన్నారు.

# మిర్చి రైతుకు కన్నీరు మిగిల్చే..!

**-అన్నదాతల ఆక్రందన -ఆవిరైన కష్టం**
**-గల్లంతైన ఆశలు.. పెట్టుబడులు కూడా వచ్చేలా లేవు**
**-అప్పులు తీరేదెలా..?**



**ప్రజాపక్షం/కరకగూడెం:** ఎర్ర బంగారం నేడు రైతుకు కన్నీరు మిగిల్చింది. మొదట్లో అదును కుదిరింది కదా అని మిరప పంట వేసిన అన్నదాతల ఆక్రందన అంతా ఇంతా కాదు. వారి కష్టం ఆవిరై, వారి ఆశలన్నీ గల్లంతయ్యాయి. ఎందు మిర్చికి గత ఏడాది మంచి ధర లభించదంతో ఈ సంవత్సరం ఖరీఫ్ ప్రారంభం సాగు కూడా అనుకూలంగా ఉండటంతో జిల్లాలో రైతులు అధిక స్థాయిలో మిరప పంట సాగు చేపట్టారు. ఉమ్మడి పినపాక మండలాలు కరకగూడెం, పినపాక రైతులు మిర్చిని వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. మిర్చి సాగుకు తొలుత వాతావరణం అనుకూలించడంతో రైతులు వేల ఎకరాల్లో సాగు చేపట్టగా వారి ఆశలను తెగుళ్లు ముంచెత్తాయి. మొక్కలు ఏపుగా పెరుగుతున్న సమయంలో తెగుళ్ళు మొక్కల పెరుగుదలలో తీవ్ర ప్రభావం చూపింది. అంతే కాకుండా వర్షాల ధాటికి పురుగు కూడా తీవ్రమైంది. అయినప్పటికీ రైతులు కష్టాల కోర్చి పరిమితికి మించి ఖరీదైన రకరకాల మందులు వాడి పంటను కాపాడుకున్నారు. మిర్చి పంటను దెబ్బతీసిన వాతావరణం వల్ల తెగుళ్లు సహకరించకపోవడం.. వాతావరణం సహకరించకపోవడం.. మిర్చి రైతుకు కోలుకోలేని దెబ్బ తగిలింది. పైరు ఏపుగా పెరిగిన తర్వాత పురుగు దెబ్బకు పంట నాశనమైంది. రోజుల వ్యవధిలోనే పచ్చని పంటంతా కళ విహీనంగా తయారైంది. అప్పు చేసి లక్షల్లో పెట్టుబడి పెట్టినా రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. కరకగూడెం, పినపాకలోనే ముఖ్యంగా బట్టుపల్లి, కలవలనాగారం, కరకగూడెం, చిరుమళ్ళ, తాటిగూడెం, మోతే బర్లగూడెం, పద్మాపురం, అనంతరం, చొప్పాలా, గొల్లగూడెం, రేగుల, కొత్త గూడెం, తుమ్మల గూడెం, ఎలిచ్చిరెడ్డిపల్లి, బయ్యారం, పినపాక,మల్లారం, జానంపేట, జగ్గారం, గోపాల్‌రావుపేట, రెడ్డిపాలెం, గడ్డిగూడెంలో అత్యధికంగా రైతులు మిర్చి సాగు చేస్తున్నారు. డిసెంబర్ లో కని పించిన తెగుళ్ల వాతావరణం సహకరించకపోవడ, ఎటువంటి మందులకు లొంగకపోవడంతో కొందరు రైతులు ఆశ వదులు కుని పంటను దున్నేస్తున్నారు. కొందరు కౌలు రైతులు మొక్కజొన్న అపరాలు సాగు చేసుకుంటున్నారు. ప్రభుత్వం పంటల భీమా పథకం కింద ఆదుకోవాలని కొందరు రైతులు ప్రజాపక్షానికి తమ బాధలు చెప్పుకున్నారు.

**ఇంత నష్టం ఎప్పుడు లేదు : ముద్దం సతీష్, మిర్చి రైతు**



10 ఏళ్లకు పైగా మిరప సాగుచేస్తున్నామని ఈ ఏడాది కూడా ఎకరాల్లో సాగు చేశానని ముద్దం సతీష్ రైతు ప్రజాపక్షంతో తెలిపారు. ఈ సంవత్సరం వచ్చిన నష్టం ఎన్నడూ రాలేదు... ఎన్ని మందులు వాడినా ఫలితం లేకుండాపోయింది. ఇంతకు ముందు వివిధ రకాల తెగుళ్ల వచ్చిన క్రిమి సంహారక మందులు పిచికారితో అయ్యేది. ఈ సారి ఎన్ని రకాల మందులు వాడినా తెగులు మాత్రం తగ్గడం లేదు. దీంతో మిరప పంట పూర్తిగా దెబ్బతింది. పైరు అంతా నాశనమైపోతుందని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

**అప్పు చేసి పెట్టుబడి : దుర్గం శ్రీను, రైతు**



సొంతంగా కొంత భూమి ఉన్న మరి కొంత భూమి కౌలుకు తీసుకొని మిర్చి సాగు చేశానని రైతు దుర్గం శ్రీను అన్నారు. పంట సాగు కోసం రూ. లక్షల అప్పు చేసి పెట్టుబడి పెట్టానని, అంతా కళ్ల ముందు నాశనమై పోతుంటే దిక్కుతోచడం లేదన్నారు. పాలకులు నష్ట పరిహారం అందించే దిశగా చర్యలు తీసుకుని మా లాంటి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**వాతావరణంతో తెగుళ్ల జాగ్రత్త : ఏఓ చటర్జీ**



మిర్చి తోటలకు వాతావరణాన్ని బట్టి పెట్టుబడి పెట్టుకోవాలని సూచించారు ఏఓ చటర్జీ. అధిక పెట్టుబడులు పెట్టి నష్టపోకూడదు అని అన్నారు. తెగుళ్ల లాంటివి వస్తే అధికారులకు తెలియజేసి, కావాలసిన మందులు పిచికారి చేయాలి రైతులకు తెలిపారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం : పాయం



**ప్రజాపక్షం/మణుగూరు:** పార్లమెంట్‌లో శనివారం ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అంటే ఎంత చిన్నచూపు మరోసారి పార్లమెంట్ సాక్షిగా ఈ బడ్జెట్ కనబడుతుందని, నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలు బడ్జెట్ పై ఎంతో ఆశతో ఎదురు చూశారని వారి ఆశలపై కేంద్ర ప్రభుత్వం నీళ్లు చల్లిందని అన్నారు. త్వరలో బీహార్ లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆ రాష్ట్రానికి బడ్జెట్లో ఎక్కువ ప్రాధాన్యత కల్పించరని, బడ్జెట్ కేటాయింపులో అన్ని రాష్ట్రాలకు సముచిత స్థానం కల్పించాల్సిన కేంద్రం ఏకపక్షంగా వ్యవహరించిందనీ, బిజెపి పాలిత రాష్ట్రాలకు బడ్జెట్ లో ఎక్కువ ప్రాధాన్యత కల్పించి తెలంగాణ రాష్ట్రానికి మరోసారి తీరని అన్యాయం చేశారన్నారు. దేశ వ్యాప్తంగా నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో ఉద్యోగాల కల్పన విషయంలో నిరుద్యోగులకు ఉద్యోగాల భర్తీ బడ్జెట్ ప్రసంగంలో లేదనీ తెలిపారు. దేశవ్యాప్తంగా రైతులు మద్దతు ధర కోసం ఆందోళన చేస్తున్నప్పటికీ రైతులకు కనీస మద్దతు ధరపై బడ్జెట్ లో ఆలోచన చేయలేదని అంత కార్పొరేట్ శక్తులకు అనుకూల బడ్జెట్ అని అన్నారు. తెలంగాణ ప్రజలు బిజెపి పార్టీకి 8 మంది ఎంపీలను గెలిపించినప్పటికీ, తెలంగాణ నుండి కేంద్ర ప్రభుత్వంలో ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ తెలంగాణ కు బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరం అన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు పైసా కేటాయించకుండా పూర్తి వివక్ష చూపిందని మొత్తంగా కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు గుండు సున్నా మిగిల్చిందన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సండ్రను విమర్శించడం అవివేకం



**ప్రజాపక్షం/పెనుబల్లి:** సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యను విమర్శించడం అవివేకం అని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం పెనుబల్లి మండల పరిధిలోని బీఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్‌బాబు నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సండ్రను విమర్శించే అర్హత ఏ ఒక్కరికి లేదని, అందులోనూ కాంగ్రెస్ పార్టీ వారికి అసలు లేదని అన్నారు. సత్తుపల్లి పట్టణంలో ఈ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని, ఇదే విషయాన్ని సత్తుపల్లి పట్టణ ప్రజలు అనుకునే విషయాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సభలో మాట్లాడారని అన్నారు. 15 సంవత్సరాలు సత్తుపల్లి ఎమ్మెల్యేగా చేసిన పనులు ప్రజలకు తెలుసునని, స్వర్గీయ జలగం వెంగళ రావు తరువాత మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అభివృద్ధి పరిచారని అన్నారు. ప్రస్తుతం అధికార పార్టీలో ఉన్నా కాంగ్రెస్ నాయకులకు సండ్ర గురించి తెలుసునని అన్నారు. సండ్రను విమర్శించడం అవివేకం అని అన్నారు. సండ్రను విమర్శించే ముందు నిజా నిజాలు తెలుసుకోవాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్‌బాబు, మందడపు అశోక్ కుమార్, కొప్పుల గోవిందరావు, టివి. రామారావు, గౌస్‌పాషా, పొట్లపల్లి ప్రసాద్, వంగా గిరిజ, కోమటి ప్రసాద్, దొడ్డపనేని రవి, వెలివల పుల్లయ్య, ఏటుకూరి చిన్నబాబు, ఏటుకూరి వెంకట అప్పారావు, వేముల నర్సింహారావు పాల్గొన్నారు.

### సూచిక బోర్డుల ఏర్పాటు సరే..
# గుట్ట రిజిస్ట్రేషన్ రద్దు ఎప్పుడో...?

**-తప్పుడు రిజిస్ట్రేషన్లకు కారకులైన వారిపై చర్యలేవీ..?**






**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో ఉన్న 98 సర్వే నెంబర్ 434 గజాలు గుట్ట ఆక్రమణ విషయంలో అధికారులు ఇది ప్రభుత్వ స్థలం అని సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. కాని ఆ 98 సర్వే నెంబర్‌లో 275.5 గజాలు స్థలంలో ఇళ్ళు ఉంటే అట్టి ఇంటి స్థలాన్ని 79.5 గజాలు గా తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామానికి చెందిన శీలం సాయి ప్రియాంక పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారు. అంటే సుమారు 434 గజాల ప్రభుత్వ గుట్టను రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. తప్పుడు ధృవపత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. తప్పుడు ధృవపత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్న 434 గజాల గుట్ట రిజిస్ట్రేషన్ సంగతి ఏమిటి? ఎందుకంటే సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. కాని రిజిస్ట్రేషన్ రద్దు సంగతి మరిచారా అనేది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గుట్ట రిజిస్ట్రేషన్‌లో ఉంది. వారిప ఎందుకు పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదు. తప్పుడు పత్రాలు సృష్టించింది ఎవరు? ఆ పత్రాలతో రిజిస్ట్రేషన్‌కు కారకులెవరు అనేదానిపై కూడా అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టి విచారణ చేసి గుట్ట రిజిస్ట్రేషన్‌కు కారకులైన వారిపై చర్యలు తీసుకొని ఆ గుట్ట రిజిస్ట్రేషన్ రద్దుకు సిఫార్సు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకు అంటే సూచిక బోర్డులు ఏర్పాటుతో సరిపెట్టుకోలేము. రిజిస్ట్రేషన్ రద్దు అయితేనే ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు అవుతుంది. సాయి బాబా మందిరానికి వెళ్లే దారి మూల మీద ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు కూడా తప్పుడు ధృవీకరణ పత్రాలతోనే రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపణ వినిపిస్తుంది. ఈ రేకుల షెడ్డుకు ఇంటి నెంబర్ కూడా ఇచ్చినట్టు సమాచారం. జిల్లా కలెక్టర్ గుట్ట రిజిస్ట్రేషన్ రద్దు విషయంలో చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


Rs. 100
ONE HUNDRED RUPEES
భారత INDIA
INDIA NON JUDICIAL
TELANGANA

## కేంద్ర బడ్జెట్‌లో ఉమ్మడి జిల్లాకు దక్కని కేటాయింపులు

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**



**ప్రజాపక్షం / పాల్వంచ :** ఎప్పటిలాగే ఈసారి కూడా కేంద్ర బడ్జెట్‌లో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన కీలక అంశాలకు చోటు దక్కలేదని, ప్రధానమైన సమస్యలకు కూడా ఎటువంటి పరిష్కారం లభించలేదని సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. ఆదివారం పాల్వంచ పట్టణ పరిధి 16వ వార్డు సోనియానగర్‌లో సీపీఐ గ్రామ శాఖ మహాసభ భూక్యా బిక్కులాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ..కేంద్ర బడ్జెట్ లెక్కల్లో ఉమ్మడి జిల్లాకు కేటాయింపులు దక్కలేదన్నారు. ముఖ్యంగా రాష్ట్ర విభజన హామీలలో ఉన్న బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అంశం, ప్రతిపాదిత రైల్వేలైనుకు నిధులు దక్కలేదన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు నిధులు కేటాయించలేదని, ధనిక కార్పొరేట్ వర్గాలకు కొమ్ముకాసేదిగా ఉందని, ఉపాధి రంగాలను విస్మరించడం, వ్యవసాయ రంగం పట్ల ఉదాసీన వైఖరి అవలంభించాలరన్నారు. వ్యవసాయ అభివృద్ధికి తగిన కేటాయింపులు జరపలేదని, పేదవాళ్లను మరింత పేదలుగా, సంపన్నులను మరింత సంపన్నులుగా చేసే బడ్జెట్ అని, ఉపాధి హామీకి నామమాత్రపు కేటాయింపులు చేశారని, భీమా రంగంలో నూరు శాతం ఎఫ్‌డిఐ లను ఆహ్వానించటం ప్రైవేటీకరణకు మోడీ సర్కార్ పెద్దపీట వేసిందని ఎద్దేవా చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సభలో పాల్వంచ పట్టణ, మండల కార్యదర్శులు అడుసుమల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, నాయకులు శనిగరపు శ్రీనివాస్, నిమ్మల రాంబాబు, బొమ్మెన సత్యనారాయణ, నరహరి, నాగేశ్వరరావు, కృష్ణ, ఆదినారాయణ, సుభద్ర, భానోత్ బాలసింగ్, సక్కు, భిక్షం, రవి, రామకృష్ణ, శాఖ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా విగ్రహా, ధ్వజస్తంభం ప్రతిష్టామహోత్సవం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలం లోని కోనాయిగూడెం లో శ్రీ చిట్టి ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన విగ్రహా ప్రతిష్ట, ధ్వజ స్థంభం ప్రతిష్టా మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం ప్రతిష్టా, ధ్వజస్థంభం ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కోనాయిగూడెం, ఆరెగూడెం, ఆచార్లగూడెం గ్రామాలకు చెందిన భక్తులు, వారి బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులతో గ్రామం జనసంద్రంగా మారింది. వేలాది మంది భక్తుల నడుమ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కు రాష్ట్ర రెవిన్యూ,గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరైయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ అభివృదికి విరాళం ను అందించారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ, ఆలయ అర్చకులు మంత్రి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. స్వామి ఆశీస్సులు అందరికి ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఇంగువ రామకృష్ణ, పెద్దలు రేగూరి శ్రావణ్ కుమార్, వడ్డె జగన్, తిగుళ్ల భాస్కర్, కొమ్మినేని విజయ్ బాబు, తోట సురేష్, పగడాల సైదులు, చంద్రు ఆనందరెడ్డి, కస్తాల నాగరాజు, బోయినపల్లి ఏడుకొండలు, పాకనాటి కన్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురంలో ఎమ్మార్పీఎస్ డప్పు ప్రచారం

**ప్రజాపక్షం/అశ్వాపురం:** ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పుల వెయ్యి గొంతుకలు ప్రచారం నిమిత్తం సోమవారం సాయంత్రం అశ్వాపురం ప్రధాన రహదారి వెంబడి డప్పు ప్రచారం ఉంటుందని ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డప్పు ప్రచారం ద్వారా ఎస్సీ వర్గీకరణ అమలుకై మంద కృష్ణ మాదిగ చేస్తున్న ఈయొక్క వర్గీకరణ కార్యక్రమం ఆయన పిలుపు మేరకు అన్ని జిల్లాల్లో, మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని అన్నారు. కాబట్టి అన్ని గ్రామ పంచాయితీలలో ఉన్న మాదిగ జనాభా తప్పక తరలి రావాలని అశ్వాపురంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అదే విధంగా హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమానికి ప్రతి ఒక్క ప్రభుత్వ ప్రైవేటు శాఖలలో ఉన్న మాదిగ ఉద్యోగులు, యువత తరలిరావాలన్నారు.

## సైకిల్‌ను ఢీకొన్న కారు..ఒకరి మృతి



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలం మొండికుంటలో మణుగూరు, కొత్తగూడెం ప్రధాన రహదారిపై వెళ్తున్న కారు సైకిల్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో సైకిల్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి చెందారు. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం మణుగూరు నుండి కొత్తగూడెం వెళ్తున్న షిఫ్ట్ డిజైర్ కారు వేగంగా వస్తూ సైకిల్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తిని ఢీ కొట్టింది. సంఘటనలో సైకిల్ పై నుండి కింద పడ్డ వ్యక్తి తలకు రక్త తీవ్ర రక్తస్రావం అవ్వగా స్థానికులు గమనించి వ్యక్తిని భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించటంతో అక్కడి నుండి ఖమ్మం తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో చనిపోయారు. మరణించిన వ్యక్తి మొండికుంట గ్రామానికి చెందిన చాతర్ల వెంకన్న అని గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికుడిగా పని చేస్తున్నాడని అన్నారు. అశ్వాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇసుక లారీ పట్టివేత



**ప్రజాపక్షం/పాల్వంచ :** ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్న ఓ లారీని అధికారులు సీజ్ చేశారు. మండల పరిధి నాగారం చెక్‌పోస్ట్ వెనుక నుండి రంగాపురం, నాగారం గ్రామాల మీదుగా రవాణా చేస్తున్న అక్రమ ఇసుక లారీని శనివారం రాత్రి నాగారం గ్రామ శివారులో పాల్వంచ మండల, పట్టణ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు హచ్చు, రవి లు పట్టుకుని మండల తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. నాగారం చెక్‌పోస్ట్ నుంచి కాకుండా దొడ్డిదారిన అక్రమ ఇసుక లారీ వస్తుందన్న సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు నాగారం గ్రామ శివారులో లారీని పట్టుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ..అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రేగాకు రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్సే..



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తనకు రాజకీయ భిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీ అని మరచి తన ఉనికిని కాపాడుకోవడం కొరకు పర్యటిస్తూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీలపై నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం రామ నరసయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు అధికారంలో దళితులకు మూడు ఎకరాల భూమి అని చెప్పి, అర్హులైన వారికి ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా తెలంగాణ ప్రజలపై లక్షల కోట్లు అప్పులు చేసి గత మంత్రులు ఎమ్మెల్యేలు పంచుకున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో మండల కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్, మండల కార్యదర్శి గుంతజు సదానంద చారి, సీనియర్ నాయకులు మహమ్మద్ అతార్, తులం ముత్తిలింగం చిరునవ్వుల శ్రీనివాసరావు, ఆళ్లపల్లి మండల యూత్ అధ్యక్షులు వాసం శ్రీనాథ్, పుల్లోజు భరత్, గుగ్గల భాస్కర్, ఎస్‌కే పర్వీన్, కే సునీత, మడత కుమారి, కొనేటి వీరభద్రాచారి, మోకాల శేఖర్, భద్రం చింత బాలకృష్ణ, బూర్గ రవి, వజ్జ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎవరిపై ఏసిబి అధికారుల నిఘా..?



-వైరాలో నాలుగు రోజులుగా మకాం
-జోరుగా కొనసాగుతున్న చర్చ
-పలువురు ఉద్యోగుల్లో ఆందోళన

**ప్రజాపక్షం/వైరా:** వైరాలో ఏసిబి అధికారులు ఎవరిపై నిఘా నేత్రం వేసింది...? గత నాలుగు రోజులుగా ఏసిబి అధికారులు నిఘా పెట్టింది ఎవరిపై అనే చర్చ వైరాలోజోరుగా సాగుతుంది. సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుండి వసూళ్ల పర్వం కొనసాగిస్తున్న అధికారులపై గత కొన్ని రోజులుగా అవినీతి నిరోధక శాఖ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా దూకుడు పెంచారు. ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో అవినీతికి పాల్పడుతున్న అధికారుల భరతం ఏసిబి అధికారులు పడుతున్నారు. ఇదే క్రమంలో గత నాలుగు రోజులుగా వైరాలో ఏసిబి అధికారులు సంచరించారు అనే విషయం ఇప్పుడు జోరుగా చర్చ కొనసాగుతుంది. ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల విషయంలో చేతివాటం ప్రదర్శించే అవినీతి అధికారులపై ఏసిబి అధికారులు మూడో కన్నుతో నిఘా వాచ్ చేస్తున్నారు. అవినీతికి పాల్పడుతూ లంచడం అడిగాడు అనే మాట వింటే ఇప్పుడు ఏసిబి అధికారులు అక్కడ వాలిపోతున్నారు. కొన్ని శాఖల వారీగా కొంతమంది అధికారుల్లో ఇప్పటికే ఆందోళన ప్రారంభమైంది. కొన్ని శాఖల్లో కొంతమంది అధికారులు చేతులు తడపందే పనులు జరగడం లేదనే ఆరోపణలు వినిపిస్తూనే ఉన్నాయి. గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలువురు ఉన్నతాధికారులు, ఉద్యోగులు పట్టుబడ్డ సందర్భాలు కూడా ఉన్నాయి. నాలుగు రోజుల నుంచి ఏసిబి అధికారులు వైరాలో పలు శాఖలపై నిఘా పెట్టినట్లు చర్చ జరుగుతుంది. వైరాలో ఏసిబి అధికారులు నిఘా పెట్టినా ఆ శాఖలు ఏమిటి? ఆ అధికారులు ఎవరు? వారిపై ఎవరు ఎవరిపై ఫిర్యాదు చేశారు. ఏసిబి అధికారులు ఆధారాలు బాఇతుల నుంచి వాంగ్మూలం తీసుకున్నారా అనే విషయం కొన్ని శాఖల్లో చర్చ నడుస్తుంది. ప్రధాన శాఖలో పనుల కోసం వెళితే చేయి తడపానిదే పనులు జరగడం లేదనే ప్రచారం జరుగుతున్న నేపద్యంలో ఏసిబి కన్నేసిందా? అనే విషయం కొంతమంది ఉద్యోగుల గుండెల్లో ఆందోళన పెట్టిస్తుంది. నెలనెల పని చేయాల్సిన కొంతమంది ఉద్యోగులు ప్రతి పనికి ఒక రేటు పెట్టి దోచుకుంటున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఏసిబి మూడో కన్ను నిఘా వలలో పడేది ఎవరు అనేది వేచిచూడాలి.

# నేడు సిపిఐ జిల్లా కౌన్సిల్

**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా సమితి సమావేశం సోమవారం ఉదయం 10 గంటలకు సిపిఐ కార్యాలయం ఖమ్మంలో జరుగుతుందని జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు హాజరు కానున్నారని ఆయన తెలిపారు.

# వరమ్మకు డిప్యూటీ సిఎం భట్టి ఘన నివాళి



**ప్రజాపక్షం/బోనకల్:** ఇటీవల ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో బోనకల్‌కు చెందిన యార్లగడ్డ వరమ్మ కుటుంబాన్ని డిప్యూటీ సిఎం భట్టీవిక్రమార్క మల్లు అదివారం పరామర్శించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాద సంఘటనకు సంబంధించి క్షతగాత్రులను వివరాలు, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. మృతురాలి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తొలుత మండలంలోని రావినూతలలో యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్యా భద్రునాయక్ సొదరి వివాహనికి హాజరై ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్‌కుమార్, ఆత్మకమిటీ ఛైర్మన్ కర్నాటి రాంకోటేశ్వరరావు, మండలాధ్యక్షులు గాలి దుర్గారావు,వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చేబ్రోలు వెంటేశ్వర్లు, బిపి నాయక్, గుగులోత్ రమేష్, మరీదు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని విస్మరిస్తే పతనం తప్పదు



-బలమైన రైతాంగ ఉద్యమాలతో ప్రభుత్వంపై ఒత్తిడి
-రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** పాలకులు నూటికి యాబై శాతానికి పైబడి ప్రజలు ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగాన్ని విస్మరిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ తెలిపారు. వ్యవసాయ రంగాన్ని విస్మరిస్తే పతనం తప్పదని ఇది చరిత్ర చెప్పిన సత్యమన్నారు. ఆదివారం రఘునాథపాలెం మండల పరిధిలోని పరికలబోడుతండా, మల్లేపల్లి గ్రామాల్లో జరిగిన రైతు సంఘం శాఖ మహాసభల్లో దొండపాటి పాల్గొన్నారు. రైతు సంఘం నాయకులు బానోత్ భద్రు, మంకి నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దొండపాటి మాట్లాడుతూ వ్యవసాయ రంగం నానాటికి సంక్షోభంలోకి కూరుకుపోతుందని ఇందుకు ప్రకృతి ఒక కారణమైతే పాలకులు మరో కారణమన్నారు. సహకరించని ప్రకృతి నడుమ రైతాంగాన్ని పాలకులు కూడా దెబ్బతీస్తున్నారని రమేష్ ఆరోపించారు. బలమైన రైతాంగ ఉద్యమాలే పాలకుల్లో మార్పు తీసుకు వస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఈ ఏడాది మిర్చి రైతులను నిండా ముంచిందని ఆయన తెలిపారు. మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. మహాసభలకు ముందు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పతాకాన్ని పరికలబోడులో మంకి నాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు బాగం ప్రసాద్, బానోత్ రవి, భద్ర, దరావత్ స్వామి, సురభి నాగేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు అలవర్చుకోవాలని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంప్యు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కోనాయిగూడెంలో తిగుళ్ల నర్సయ్య జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు దేవాలయంలో నిర్మించిన గదులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తల్లిదండ్రుల పేరు ప్రతిష్టను నిలిపేలా కుమారులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టటం ఆదర్శనీయం అన్నారు. యువత సేవా కార్యక్రమాల వైపు పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు తిగుళ్ల భాస్కర్, ఆయన కుటుంబ సభ్యులు, మాజీ సర్పంచ్ పెంటమళ పులము, పాకనాటి కన్నా రెడ్డి, చంద్రు ఆనంద్ రెడ్డి, తోట సురేష్, బిందె ముత్తయ్య, దేవరపల్లి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి ఎంపి రఘురాంరెడ్డి రూ.50వేల విరాళం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అలివేలు మంగా,పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయానికి ఎంపీ రఘురాంరెడ్డి ఆదివారం రూ.50వేలను విరాళంగా ప్రకటించారు. ఈ నగదును కాంగ్రెస్ జిల్లా నాయకులు, ఎంపీ క్యాంప్ఆఫీస్ ఇంచార్జ్ కొప్పుల చంద్రశేఖర్ కమిటీ సభ్యులకు అందజేశారు. అలాగే తన వంతు రూ.20వేలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి, కళ్లెం వెంకట్‌రెడ్డి, తుమ్మల సురేష్, మొక్కా శేఖర్‌గౌడ్, మద్ది కిషోర్‌రెడ్డి, కుర్మారావు, గుగ్గిళ్ల శ్రీను, లింగా శ్రీనివాస్, పాపానాయక్, మద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్ పంతుల్‌నాయక్, ఎస్‌సీ సెల్ మండల అధ్యక్షులు ఆరెంపుల రామయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకయ్య కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలంలోని బుద్దారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన సామినేని వెంకయ్య ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని ఆదివారం పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. ఆయన చిత్ర పటంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు మాజీ సర్పంచ్ సామినేని శిరీషా వాసు, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, నాయకులు వెన్నబోయిన శ్రీనివాసరావు, అనగాని నరసింహారావు, ఎండీ వాజీద్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

- కేంద్రం ప్రవేశపెట్టి బడ్జెట్ నిరసిస్తూ
సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాల్టీపరిధిలోని వరంగల్‌క్రాస్‌రోడ్డులో గల డిబిఆర్ సర్కిల్లో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను అక్కడి సిపిఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆదివారం దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ బిజెపి పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు మిడకంటి చిన వెంకట్ రెడ్డి, మండల సమితి సభ్యులు వెంపటి సురేందర్, దండి రంగారావు, వెన్నం భాస్కర్, మామిడి శంకరయ్య, బట్ట బాబు, వెంపటి రాము, బానోత్ కృష్ణ, మేళ్లచెర్వు గురవయ్య, బూరెల రాము, యువజన సంఘం సభ్యులు మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, గణపరపు ఉపేందర్, మిరయాల నరుణ్‌తేజ్, అక్కినపల్లి దేవయ్యచారి, రెబ్బగొండ్ల గోపి, మామిడాల కిరణ్, పొన్నెకంటి అఖిల్, చింతల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టూరు భద్రయ్య మృతికి సిపిఐ సంతాపం



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండలం సిపిఎం సీనియర్ నాయకులు మట్టూరు భద్రయ్య (80) మృతి పట్ల సిపిఐ జిల్లా నాయకులు సంతాపం తెలిపారు. నివాళులర్పించిన వారిలో నాయకులు సింగ్ నరసింహారావు, తాటి వెంకటేశ్వరరావు, తాటి నిర్మల, దండు ఆదినారాయణ, వేము రాంబాబు, దామాల దయాకర్ రావు భద్రయ్య భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబానికి సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన మండలానికి చేసిన సేవలను కొనియాడారు.

# విచారణ కమిటీ ఎప్పుడొస్తుంది..?

**-విచారణ కమిటీలో బాధ్యులెవరు...?**

**-రైతుకు న్యాయం జరుగుతుందా...?**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని రేగళ్లపాడు ఆయిల్ ఫామ్ నర్సరీలో జరిగిన ఆఫ్ టైప్ మొక్కల వ్యవహారం ప్రజాపక్షం పత్రికతో పాటు వివిధ పత్రికలలో ప్రచురితమైన విషయం రైతులకు, పాఠకులకు విధితమే. పత్రికలో వచ్చిన కథనాలపై స్పందించిన టిజి ఆయిల్ ఫెడ్ ఎండి రేగళ్లపాడు నర్సరీలో జరిగిన అవకతవకలు, అక్రమాలు, ఆఫ్ టైప్ మొక్కల వ్యవహారంపై విచారణ కమిటీని వేస్తామని ప్రకటించి రోజులు గడుస్తున్నాయని, ఇంతవరకు విచారణ కమిటీ మాట లేదని, విచారణ కమిటీ ఎప్పుడొస్తుందని ఆయిల్ ఫామ్ రైతులు ప్రశ్నిస్తున్నారు. విచారణ కమిటీలో బాధ్యులుగా ఎవరెవరిని నియమిస్తారని టీజీ ఆయిల్ ఫెడ్ లోని అధికారులను నియమిస్తే విచారణ పక్కదారి పట్టి, రైతుకి న్యాయం జరుగుతుందా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విచారణ పక్కదారి పట్టే అవకాశం ఉన్నందున టీజీ ఆయిల్ ఫెడ్ ను తప్పించి, హార్టికల్చరల్ శాఖ, ఆంధ్ర రాష్ట్రంలోని పెద్దవేగిలో గల ఐ.ఓ.పి.ఆర్ పరిశోధన కేంద్రం నుండి శాస్త్రవేత్తలతో కమిటీని నియమిస్తేనే విచారణ నిష్పక్షపాతంగా ఉంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. దయచేసి టీజీ ఆయిల్ ఫెడ్ ఎండి రైతుల అభ్యర్థనను మన్నించి విచారణ కమిటీని త్వరగా ఏర్పాటు చేసి, నిజాలను నిగ్గు తేల్చాలని ఆయిల్ ఫామ్ రైతులు ప్రాధేయపడుతున్నారు. పత్రికల్లో వచ్చిన కథనాలపై స్పందించిన అధికారులు, ఆఫ్ టైప్ మొక్కల విషయంలో మాత్రం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఆగ మేఘాల మీద రిజాండర్లు విడుదల చేసిన అధికారులు ఆఫ్ టైప్ మొక్కలు విషయంలో ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దయచేసి టీజీ ఆయిల్ ఫెడ్ ఎండి ఈ విషయంలో వేగంగా చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రతిభా పాటవ పరీక్షను జయప్రదం చేయండి

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ**




**ప్రజాపక్షం/ఖమ్మం :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల నాలుగున జరిగే పదవ తరగతి ప్రతిభా పాటవ పరీక్షను జయప్రదం చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ ) జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఇటువంటి పరీక్షలు విద్యార్థుల్లో ప్రతిభను, సృతజనాత్మకతను వెలికితీస్తాయని ఆయన తెలిపారు. ఆదివారం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రజా ఉద్యమాలతో పాటు రకరకాల పరీక్షలు నిర్వహించడం వల్ల పరీక్షల పట్ల వారికి ఉన్న భయం తొలగిపోతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయుల ద్వారా ప్రశ్నాపత్రాలు తయారు చేయించడం జరిగిందని ఎలాంటి రుసుము లేకుండానే ప్రతిభా పాటవ పరీక్షలో పాల్గొనవచ్చునన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు 8106146993 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు శివనాయక్, వంశీ, హరికృష్ణ, రోహిత్, ప్రతాప్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపంక్షం/కొణిజర్ల :** మండల పరిదిలోని తనికెళ్లలో 199192 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆదివారం జరిగింది. తనికెళ్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలల చదివిన 50 మంది పూర్వ విద్యార్థులు మూడు దశాబ్దాల విరామం తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు. హైదరాబాద్, బెంగుళూరు, ఖమ్మం, మహబూబాబాద్, తిరువూరు, అమ్మపాలెం, తనికెళ్ల ప్రాంతలలో ఉద్యోగ, వ్యాపారాల నిమిత్తం ఉంటున్న వారంతా ఒకే వేదికపై కలుసుకోవడంతో వారు ఎంతో సంతోషించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటు ఎంతో ఆప్యాయంగా పలకరించుకున్నారు. వారు చదువుకునే రోజుల్లో పాఠశాలలో జరిగిన గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం వారు ఏఏ రంగాల్లో స్థిరపడ్డారు , వారి వారి వివాహాలు, పిల్లల చదువులు, పిలల్ల ఏఏరంగాల్లో స్థిరపడ్డారు అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. చాలా సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో ఎంతో ఆనందించారు. నాటిరోజులు మళ్లీ జీవం పోసుకున్నట్లుగా గడిపారు. అప్పట్లో విద్యాబోధనతోపాటు మార్గనిర్ధేశం చేసిన



గురువులను కలుసుకోవడంతో విద్యార్థులకు అపూర్వమైన అనుభూతినిచ్చింది. గురువులైన చంచు విజయలక్ష్మి , అరవండి విజయశ్రీ, కనపర్తి వెంకటేశ్వర్లు, మద్దిరెడ్డి చెన్నారెడ్డిలను ఘనంగా సత్కరించారు. ఆడిపాడి సంతోషంతో గడిపిన విద్యార్థులు ఆత్మీయ భోజనం అనంతరం సాయంత్రంవరకు గడిపి వారివారి ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెదమళ్ల విద్యాసాగర్, పెదమళ్ల వెంకటేశ్వర్లు, లేడిబోయిన మంగపతిరావు, కంసాని నాగేశ్వరరావు, బండి లక్ష్మి నారాయణ, గడల నరసింహారావు, యాసా కృష్ణయ్య, కొర్లపాటి సీతారామయ్య, మునిగంటి రవి, సత్యనారాయణ, జగదీష్, పొట్లపల్లి సిరియాల, యాసా సరస్వతి, రేవతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో సామాన్యులకు అన్యాయం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** గ్యానగరీబ్, అన్నదాత, యూత్, నారీశక్తి, ఆత్మ నిర్భరభారత్, పీఎం పోషణ్లకు గత బడ్జెట్ కంటే ఈ బడ్జెట్‌లో వేల కోట్లు తగ్గించడం ప్రత్యక్షంగా ప్రజలను మోసం చేయడమే అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణకుమార్ ఆదివారం ఓ ప్రకటనలో అన్నారు. దేశ ఆర్థిక పెరుగుదలకు విఘాతం కలిగించే బడ్జెట్‌ని ప్రవేశపెట్టిన బిజెపి ప్రభుత్వానికి పతనం తప్పని హెచ్చరించారు. వికసిత భారత సాధించాలంటే ఎనిమిది శాతం వృద్ధిరేటును 25,26 సంవత్సరానికి 6.8శాతంగా ఉంటుందని అంచనా ఉందన్నారు. కానీ గత సంవత్సరం జిడిపి 14.6శాతం ఉంటే ప్రస్తుతం 14.2 శాతానికి పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వ పాలనాలో ప్రజల ఆర్థిక వ్యవస్థ పతనం పరంపర కొనసాగుతుంటే మోదీ ఆర్‌ఎస్ఎస్ ఆలోచనలతో దేశ సంపదను కార్పోరేట్లకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కంటే ఈ బడ్జెట్‌లో అన్ని రంగాలను విశ్మరించారన్నారు. ప్రజలకు నష్టం చేసే ఈ బడ్జెట్‌ని తక్షణమే నిలుపుదల చేసి దేశ ప్రజల ఆర్థిక స్థితి బలపడే విధంగా బడ్జెట్ రూపొందిచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రధానోపాధ్యాయుడి వేధింపులు తట్టుకోలేక

# ఉపాధ్యాయుడు ఆత్మహత్యాయత్నం



**ప్రజాపక్షం/కారేపల్లి:** ప్రధానోపాధ్యాయుడి వేధింపులు తట్టుకోలేక ఉపాధ్యాయులు ఆత్మహత్యయత్నం చేసుకున్న సంఘటన ఆదివారం మండలంలో కలకలం సృష్టించింది. ఈవిషయంపై వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి మండల కేంద్రంలో టీడబ్ల్యూఏహెచ్ఎస్ రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు వేధింపులకు తట్టుకోలేక ఆ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు గత నెల 31న పాఠశాలలోని మాత్రలు మింగి ఆత్మహత్య యత్నం చేసుకున్నారు. గత కొద్ది రోజుల నుండి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని వేధింపులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాఠశాల నందు వార్డెన్‌గా ఆరు నెలల నుండి వెంకటేశ్వర్లు పని చేస్తున్నారు. వార్డెన్‌గా పని చేసిన సమయంలో విద్యార్థులకు పెట్టిన మోనుకు బిల్సు చేయమని ప్రధానోపాధ్యాయుని అడిగితే దానిలో నుండి నాకు కొంత డబ్బులు ఇస్తేనే బిల్సు చేస్తానని చెప్పడంతో వెంకటేశ్వర్లు నీకు నేను ఎందుకు ఇవ్వాలని వారి ఇద్దరి మధ్య కొంత వాగ్వివాదం జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అప్పటి నుండి వెంకటేశ్వర్లు వార్డెన్‌గా వదిలేసి తను విద్యార్థులకు బోదిస్తున్నాడు. కానీ ప్రధానోపాధ్యాయుడు మనస్సులో పెట్టుకొని ప్రతి రోజు బడికి రాని విద్యార్థలను ఇంటికి ప్రధానోపాధ్యాయుడు వెళ్ళి వెంకటేశ్వర్లు అనే ఉపాధ్యాయుడు సెక్స్ వేధింపులకు గురి చేస్తున్నాడని చెప్పాలని చోప్పి మరుసటి రోజు విద్యార్థులు స్కూల్‌కి రాగానే ఆ విద్యార్థులను తన ఆఫీసు రూమ్‌లో పిలిచి డిప్యూటి డైరెక్టర్ మేడంకి విద్యార్థుల చేత లెటర్ వ్రాయించి ఆ లెటర్‌ను ప్రధానోపాధ్యాయుడు డిడికి అదించారనే ఆరోపణలు బలంగా వినిపిసున్నాయి. డిడివో ఏటీడబ్ల్యూని స్కూల్‌కి వెళ్ళి విచారణ చేయమని చెప్పగా ఏటీడబ్ల్యూ స్కూల్‌కి రాకుండా మధ్యలోనే విచారణ రిపోర్ట్‌ను వ్రాసి డిడికి అందించినట్లు వినికిడి. డిడిపై అధికారికి సమర్పించడంతో సస్పెండ్ చేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేయాలని పలువురు కోరుతున్నారు.

**ఏడిడబ్ల్యూ అజారుద్దీన్ వివరణ...**

విద్యార్థులు డిడికి ఫిర్యాదు చేయడంతో డిడి ఎటువంటి విచారణ జరపకుండానే పై అధికారికి నివేదిక సమర్పించడంతో వెంకటేశ్వర్లు సస్పెండ్ కావడం జరిగిందని చెప్పడం విడ్డూరం....

**డిడి విజయలక్ష్మి వివరణ...**

ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ విద్యార్థులను వెంకటేశ్వర్లు అనే ఉపాధ్యాయుడు వేధింపులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదు చేయడంతో నేను ఏటిడబ్ల్యూ విచారణ అధికారిగా నియమించడం జరిగిందన్నారు. ఏటిడబ్ల్యూ ఇచ్చిన నివేదికను పై అధికారులకు పంపించానని చెప్పడం కొసమెరుపు.

# ఎలక్ట్రికల్ వర్కర్స్‌తో ఏసీ యూనియన్‌కు సంబంధం లేదు



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** మండల పరిధిలో ఎలక్ట్రికల్ వర్కర్స్‌కు ఏసీ యూనియన్‌కు సంబంధం లేదని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు షరీఫ్ అన్నారు. ఆదివారం చంద్రుగొండలో ఎలక్ట్రికల్ వర్కర్స్ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా దాసరి కృష్ణను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం త్వరలో కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జగుతుందన్నారు. ఎలక్ట్రికల్ సభ్యులకి ఎటువంటి సమస్యలు వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని అన్నారు. ఎలక్ట్రిషన్ అంటే ఎలక్ట్రిషన్ చేసే వారి కమిటీగా ఎన్నుకోవాలని కానీ అన్ని పనులు చేసే వారిని ఎన్నుకోవడం ఎంత వరకు సబబు అన్నారు. కరెంటుకు సంబంధించిన పనులు తెలిసిన వారే ఎలక్ట్రిషన్ అని అన్నారు. పాత కమిటీకి మా ఎలక్ట్రిషన్ కమిటీకి సంబంధం లేదన్నారు. లేబర్ కార్డుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పుడే ఆ కమిటీ అమలులో ఉంటుందన్నారు. లేబర్ కార్డు ఉన్న వారిక ఇన్సూరెన్స్ వర్తిస్తుందని అన్నారు. త్వరలో మండల ఎలక్ట్రిషన్ సభ్యులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు లక్ష్మ ణ్, సతీష్, రాములు, నాహిత్, క్రాంతి, రవి, పెద్దచారి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ బాలిక అదృశ్యంపై కేసు నమోదు

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఇంటర్ చదువుతున్న బాలిక అదృశ్యం ఘటనలో బూర్గంపాడు పోలీస్ స్టేషన్‌లో ఆదివారం కేసు నమోదైంది. దీనికి సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బూర్గంపాడులోని ఓ కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని(17) శనివారం తన బంధువులు వచ్చారని కళాశాల నుండి అనుమతి తీసుకుని బయటకు వెళ్లింది. ఎంతసేపైనా తిరిగి రాకపోవడంతో కళాశాల బాధ్యులు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ ఈ రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రమాదకర గుంతతో ప్రమాదాలు



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులోని కల్లూరు టు మధిర రహదారి లో పుణ్యపురం మేజర్ వద్ద ప్రమాదకర గుంతతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై చేతులు కాళ్లు విరుగుతున్నవి. గత కొన్ని సంవత్సరాలు క్రితం మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం తీసిన గుంత తరచూ దానిపై పోసిన తారు లేచిపోవటం వలన గుంటగా ఏర్పడి ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనదారులకు దగ్గర కొచ్చే వరకు కూడా గుంత కనపడకపోవడం వలన ఎముకలు విరిగిపోతున్నవి. రోడ్లు, భవనాలు శాఖ అధికారులు మరమ్మత్తులు చేసి వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను వాహనదారులు కోరుతున్నారు.

# గంగులూరి ఎన్‌కౌంటర్ మృతదేహాల గుర్తింపు

**ప్రజాపక్షం/భద్రాచలం :** బీజాపూర్ జిల్లా గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన 8 మంది మావోయిస్టుల మృతదేహాలను ఆ రాష్ట్ర పోలీసులు ఆదివారం గుర్తించారు. మృతుల్లో గంగులూరు ఏరియా కమిటీ సభ్యుడు కమలేష్ అలియాస్ నిలాకాంత్, ఏరియా కమిటీ సభ్యులు కమల్, , మంగల్ దాదా, మిలీషియా కమాండర్ లచ్చు పొట్టెం, మిలీషియా కంపెని సభ్యుడు విజ్జు పొజ్జిం, ఆర్‌పిసి సభ్యుడు శంకర్ తాటి, రాజు తాటి, జనతన సర్కార్ కమాండర్ సన్ను దాదా ఉన్నారు. వీరిలో కమలేష్ పై రూ.54 లక్షలు, కమల్, మంగల్ దాదా పై రూ.3 లక్షల చొప్పున, మిగిలిన వారిపై రూ.1 లక్షల చొప్పున క్యాష్ రివార్డులున్నాయి. ఎన్‌కౌంటర్ ప్రాంతం నుంచి ట్వల్ బోర్ తుపాకి, బీజీబీఎల్ లాంచర్, లైవ్ రౌండ్స్, మందుగుండు సామాగ్రి స్వాదీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్‌పి జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు.

**- 25 కిలోల మందుపాతర లభ్యం**

సరిహద్దున ఉన్న బీజాపూర్ జిల్లాలో ఆదివారం పోలీస్ బలగాలు

**- 25 కిలోల మందుపాతర లభ్యం**



25కిలోల శక్తివంతమైన మందు పాతరను గుర్తించి నిర్వీర్యం చేశారు. బీజాపూర్ జిల్లా ఊసూరు ఆవుపల్లి మార్గంలో సాధారణ తనిఖీల్లో భాగంగా సిఆర్‌పిఎఫ్ 196 బెటాలియన్‌కు చెందిన బలగాలు రోడ్డు తనిఖీలు చేపట్టారు. మార్గంలోని ధన్ మండీ సమీపంలో ప్లాస్టిక్ డ్రమ్‌లో మావోయిస్టులు అమర్చిన 25 కిలోల శక్తివంతమైన మందుపాతర తారసపడటంతో దానిని గుర్తించి జేసిబి సహాయంతో బయటకు తీసి నిర్వీర్యం చేశారు. దీంతో భద్రతా బలగాలకు పెను ప్రమాదం తప్పింది. ఊసూరు పోలీస్ స్టేషన్‌కు కేవలం 3 కి.మీ దూరంలోనే మావోయిస్టులు దీనిని ఏర్పాటు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి

**- పాల్వంచలో తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ 3వ మహాసభ**

**ప్రజాపక్షం / పాల్వంచ :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీ కార్మికుల వేతనాలు పెంచాలని, అదేవిధంగా జీవో నంబర్ 51ని రద్దు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం, టీయుసీఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.మధుసూదన్‌రెడ్డి, షేక్ యాకుబ్ షావలి డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా 3వ మహాసభ పాల్వంచలోని కేటీపీఎస్ కాంప్లెక్స్‌లో జిల్లా ఉపాధ్యక్షులు గోనెల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పారిశుద్ధ్య కార్మికుల వలన నేడు గ్రామ పంచాయితీలన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో కళకళలాడుతున్నాయన్నారు. పరిశుభ్రతతో నిత్యం వెలసిల్లుతున్నాయంటే, మంచినీళ్లు, కరెంట్ నిరంతరం ప్రజలకు అందించడంలో కనీస వేతనాలకు నోచుకొని గ్రామపంచాయితీ కార్మికుల కష్ట దాగి ఉన్నదన్నారు. అనేక సంవత్సరాలుగా జీతాలు పెంచాలని, గ్రామపంచాయితీ సిబ్బంది మొత్తాన్ని రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, నెల నెల వేతనాలు చెల్లించాలని, ప్రమాధ భీమా కల్పించాలన్నారు. మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, అక్రమ తొలగింపులు, వేధింపులు ఆపాలనే తదితర డిమాండ్ల సాధన కోసం మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు అనేక పోరాటాలు ఉద్యమాలు, ధర్నాలు, ర్యాలీలు యూనియన్




నాయకత్వంలో నిర్వహించారని, ఐక్య పోరాటంలో ముందున్నామని, రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన తప్పుడు విధానాలు ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ కార్మికుల పక్షాన టీయుసీఐ నిలబడ్డదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నమ్మకంతో గెలిపిస్తే 14 నెలలు దాటిన కార్మికుల జీతాలు పెంచలేదన్నారు. వెంటనే జీతాలు పెంచాలని, ఈవో నంబర్ 51ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తొలుత జెండాను యూనియన్ జిల్లా కార్యదర్శి వై.గోపాలరావు ఆవిష్కరించారు. మహాసభకు ముందు అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పార్టీ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, సతీష్, గోపాలరావులు మాట్లాడారు. ఈ మహాసభలో జిల్లా నాయకులు వేల్పుల రమేష, గ్రామ పంచాయితీ రాష్ట్ర నాయకులు గుగులోతు లక్ష్మణ్, కమల, నీలం భాస్కర్, ముత్తయ్య, కోటి, సోడియం, కన్నారావు, కొండ్రు శ్రీను, బంటు సంజీవరావు, పార్టీ మండల కార్యదర్శి పూణెం రమేష్, నూప భాస్కర్, రాము, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్‌గా వెల్లంకి

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** టిపిసిసి లీగల్ సెల్ స్టేట్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సెల్ చైర్మన్‌గా సీనియర్ న్యాయవాది వెల్లంకి వెంకటేష్ రావుని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ని బలోపేతం చేయాలని పిపీలు, జిపీలు, ఏజీపీలు,



కాంగ్రెస్ పార్టీ కొరకు కష్టపడి పని చేసిన వారికి పారదర్శకతో వచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. అలాగే అన్ని బార్ కౌన్సిల్లో నెల కొన్న న్యాయవాదుల సమస్యలను తీర్చడానికి లీగల్ సెల్ కృషి చేస్తుందని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నం అశోక్ గౌడ్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కొత్తగూడెం నియోజకవర్గం టిపిసిసి సభ్యులు జేబీ శౌరి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, లీగల్ సెల్ రాష్ట్ర బాధ్యులు ఆకుల సత్య నారాయణ మూర్తి, మూమిన్, సీనియర్ న్యాయవాదులు వివి సుధాకర్ రావు, విజయ్ కుమార్, పోసాని రాధా కృష్ణ, మారపాక రమేష్ కుమార్, గడిపల్లి మహేష్, అరకల కరుణాకర్, సాకా రామకృష్ణ, వేల్పుల సుధాకర్, యాస యుగంధర్, నరసింహ చారి, నాగేశ్వరరావు, వడ్లకొండ హరిప్రసాద్, అంకుష్ పాషా, గురు మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# రాక్ డస్ట్ వాహనాలను అడ్డుకున్న గ్రామస్తులు

**-కనీస ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్**
**-డస్ట్‌తో ఇబ్బందులు పడుతున్నామని ప్రజల ఆగ్రహం**

**ప్రజాపక్షం/పెనుబల్లిః** రాక్ డస్ట్ తోలకాలను చేస్తున్న టిప్పర్ లారీలను స్థానిక సీతారామపురం గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే బ్రిడ్జి నిర్మాణ పనులకు వందల లారీలతో 60 వేల టన్నుల రాక్ డస్ట్ ని దిగుమతికి అనుమతులు తీసుకున్నారు. భారీ వాహనాలు డస్ట్‌తో ప్రయాణించి రోడ్డు ప్రక్కన ఖాళీ ప్రదేశంలో డంప్ చేస్తున్న సమయంలో దుమ్ము ధూళి తమ ఇళ్లలోకి, పొలాలపై డస్ట్ పేరుకు పోయి ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రాక్ టెస్ట్ పీల్చడం ద్వారా శ్వాసకోశ వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని స్థానిక సీతారామపురం గ్రామస్తులు లారీ టిప్పర్లను అడ్డుకొని నిరసన చేపట్టారు. సదరు గ్రీన్ ఫీల్డ్ హైవే కాంట్రాక్టర్ కనీస



ప్రమాణాలు పాటించడం లేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. డస్ట్ తో వస్తున్న లారీల రాకపోకలతో ముత్తగూడెం వియ్యం బంజర్ మధ్యలో ప్రయాణించే వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు కళ్ళలో డస్ట్ పడి నానా ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే సిబ్బంది వాటరింగ్ చేస్తూ నివారణ చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో స్థానికులు నిరసనను విరమించారు.

# త్రిష జిల్లా వాసి కావడం గర్వకారణం : కలెక్టర్

**ప్రజాపక్షం/భద్రాచలం :** ప్రపంచ మహిళా క్రికెట్ కప్ అండర్ 19 కీలపాత్ర పోషించి విజయానికి పాటుపడ్డ గొంగడి త్రిష భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసి కావడం గర్వకారణం అని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పేరును ప్రపంచ వేదికలో నిలబెట్టి ఆఖరి మ్యాచ్లో అద్భుతంగా




రానించి బౌలింగ్, బ్యాటింగ్‌లో ఉత్తమ ప్రదర్శన ద్వారా ఇండియా టిం అండర్ 19 ప్రపంచ కప్ సాధించడానికి ముఖ్యకారణమై ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమంట్‌గా నిలిచిందన్నారు. జిల్లా ప్రజల తరుపున ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు. త్వరలో జిల్లా ప్రజల తరుపున ఘనంగా సత్కరించనున్నట్లు చెప్పారు.

# అధికారులు సకాలంలో హాజరు కావాలి

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాల పై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10:30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.



# ఉత్తమ ఫలితాలు సాధించాలి

**ప్రజాపక్షం/కల్లూరుః** పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని గిరిజన ఆశ్రమ పాఠశాలల డిడి ఎన్ విజయలక్ష్మి విద్యార్థులను కోరారు. 10వ తరగతిలో రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లి దండ్రుల ఆశలను



ఆశయాలను లక్ష్యాలను నెరవేర్చాలని ఆమె విద్యార్థులను కోరారు. విద్యార్థులను గ్రూపులు వారిగా విడదీసి ఉత్తమ బోధన బోధించి నూరు శాతం ఫలితాలకు కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. అనంతరం పరీక్షలకు సంబంధించిన పెన్నులు, ప్యాడ్లు, పెన్సిళ్లు, మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారిని విజయనిర్మల, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు వసంత, సత్తుపల్లి, కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపి ఎంపీలు ఉన్నా.. సాధించింది సున్నా...

**ప్రజాపక్షం/కారేపల్లి:** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, వైరా నియోజకవర్గ నాయకులు భూక్యా చందు నాయక్ అన్నారు. ఇది చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ బీహార్ బడ్జెట్‌గా మారిందని అభివర్ణించారు. బిజెపి నుండి 8 మంది ఎంపీలు తెలంగాణలో ఉన్నా నిధులు సాధించింది సున్నా అని విమర్శించారు. రాష్ట్రానికి నిధుల కోసం కొట్లాడాల్సిన కాంగ్రెస్ నుండి ఎనిమిది మంది ఎంపీలు ఉన్నా సాధించింది శూన్యమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పటి నుండి కేంద్రాన్ని కోరుతున్నా, నవోదయ, సైనిక్ స్కూళ్లు, ఐఐఎం, ట్రిపుల్ ఐటి లాంటి విద్యాలయాల ప్రకటన గానీ, తెలంగాణకు ఉపయోగపడే మరే అంశం గానీ బడ్జెట్‌లో లేదన్నారు. ప్రాంతీయ పార్టీలకు ఎంపీలు ఉంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందనే విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు.



# ప్రమాదకరంగా మిషన్ భగీరథ గుంత

**ప్రజాపంక్షం/కొణిజర్ల :** మండల కేంద్రం కొణిజర్లలో బస్వాపురం వెళ్లేరోడ్డు ప్రక్కన ఎస్టీ కాలనీవద్ద మిషన్ భగీరథ పైపు లీకేజీ కావడంతో వృధాగా నీరుపోతుండటంతో గుంత పెద్దగా ఏర్పడింది. రోడ్డు ప్రక్కనే కావడంతో నిత్యం ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తున్నారు. రాత్రివేళ సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. నీరు వృధాగా పోతున్నా అధికారులు పట్టించుకోవటంలేదు. కొణిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు మాట్లాడుతు ఈ గుంతవలన ప్రమాదాలు జరిగితే ఎవరు బాద్యత వహిస్తారని అని అన్నారు. మిషన్ భగీరథ సంస్థవారు వెంటనే లీకేజీని అరికట్టి గుంతను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు.

